

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

బుధవారం

20 ఆగస్టు 2025 పేజీలు : 08


నాకు అండగా నిలిచిన గ్రామం


## పొట్టేపాలెం



నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :



నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని పొట్టేపాలెం గ్రామంలో రూ. 1.25 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఒకటికి మూడుసార్లు తనకు పొట్టేపాలెం గ్రామం అండగా నిలిచిందన్నారు. అలాగే పని చేసే కలెక్టర్ నెల్లూరు జిల్లాలో ఉండడం సంతోషంగా ఉందని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ.. నెల్లూరు రూరల్ మండలంలోని పొట్టేపాలెం గ్రామాభివృద్ధికి నిధుల లభ్యతను బట్టి నిధులు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా -మిగతా 2లో



## రికార్డుస్థాయిలో అన్నదాత సుఖీభవ విజయోత్సవ ర్యాలీ

వెంకటాచలం, మేజర్‌న్యూస్ :

సర్వేపల్లి నియోజకవర్గంలో అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ విజయోత్సవ ర్యాలీ రికార్డు స్థాయిలో జరిగింది. అంచనాలకు మించి 900 ట్రాక్టర్లు పాల్గొనడంతో ర్యాలీ జాతీయ రహదారిపై జాతర వాతావరణాన్ని సృష్టించింది. వెంకటాచలం ఇసుక డంపింగ్ యార్డు నుంచి ఎర్రగుంట కమ్యూనిటీ హాలు వరకు సాగిన ఈ యాత్రలో వందలాది మంది రైతులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ, కేంద్రం పీఎం కిసాన్ పథకం కింద రైతులకు రూ. 6 వేలిస్తే, కూటమి ప్రభుత్వం అదనంగా రూ. 14 వేల కలిపి మొత్తం రూ. 20 వేలు అందజేస్తోం దన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులకు ఆనందం నింపేందుకు రూ. 9,300 కోట్లు ఖర్చు చేస్తు న్నామని తెలిపారు. అలాగే తల్లికి వందనం, స్త్రీశక్తి, దీపం వంటి పథకాలతో ప్రజల్లో ఊహించని స్థాయిలో సంతోషం నింపుతున్నామని పేర్కొన్నారు. నాలుగు రోజుల్లోనే స్త్రీశక్తి పథకంతో 19 లక్షల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేశారని తెలిపారు. దీపం పథకంతో సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నామని వివరించారు. పింఛన్ల -మిగతా 2లో



అన్నవరం క్వారీ ప్రాంతంలో..

## డ్రోన్ కలకలం

డ్రోన్‌తో చిత్రీకరణ చేస్తూ.. చిక్కిన ఇద్దరు వ్యక్తులు



జలదంకి, మేజర్‌న్యూస్ :

జలదంకి మండలం అన్నవరం క్వారీలో మంగళవారం డ్రోన్‌తో చిత్రీకరణ చేస్తుండగా పట్టుపడ్డారు. ఆ వ్యక్తులను పట్టుకుని పోలీసులకు క్వారీ సిబ్బంది అప్పగించారు. జలదంకి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వైసీపీ నేతల రాకతో పట్టుబడిన వ్యక్తులను కలిగిరి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు సమాచారం. డ్రోన్‌తో చిత్రీకరిస్తున్న వారిలో ఒకరు కావలి మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్ రెడ్డి సోషల్ మీడియా సహాయ కుడుగా పనిచేస్తున్న వేణు, మరో వ్యక్తి. కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిపై హత్యాయత్నానికి రెక్కీ నిర్వహించ డానికి డ్రోన్ ఎగరవేశారని పలువురు పేర్కొంటున్నారు. క్వారీలో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పూజల కోసం వస్తు న్నారనే సమాచారంతోనే రెక్కి నిర్వహించారని పలువురు పేర్కొంటుండగా, శ్రావణ్ డ్రోన్‌తో చిత్రీకరించాలని తమను పంపినట్లు పట్టుబడిన వ్యక్తులు చెబుతున్నారు. ఏది ఏమైనా పోలీసులు విచారణ జరిపి నిజానిజాలు వెల్లడిస్తే అసలు విషయం బయటకు వస్తుందని ప్రజలు అనుకుంటున్నారు.

## కాకాణి విడుదల వాయిదా

సకాలంలో జిల్లా జైలుకు అందని విడుదల ఉత్తర్వులు



**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి జిల్లా జైలు నుంచి బెయిల్‌పై విడుదల ప్రక్రియ బుధవారానికి వాయిదా పడింది. బెయిల్‌కు సంబంధించిన విడుదల ఉత్తర్వులు సకాలంలో జిల్లా జైలుకు మంగళవారం సాయంత్రం వరకు చేరనందున, జిల్లా జైలు రూల్స్ ప్రకారం విడుదలకు టైం మించిపోవడంతో బుధవారానికి వాయిదా వేయాలని జిల్లా జైలు అధికారులు నిర్ణయించారు. రెండున్నర నెలలుగా జైలులో ఉన్న అనంతరం మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని బెయిల్‌పై విడుదల చేయాలని సోమవారం హైకోర్టు ఉత్తర్వులు చేసిన సంగతి విదితమే.

## మంత్రి ఆనంను కలిసిన బుజ్జిరెడ్డి



ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :

ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా గొట్టిగుండాల బుజ్జిరెడ్డికి పదవి వచ్చిన సందర్భంగా మంగళవారం విజయవాడలోని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నివాసంలో కలసి వారికి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి ఆశీస్సులతో గొట్టిగుండాల బుజ్జిరెడ్డికి ఈ పదవి లభించింది. ఈ మేరకు ప్రభుత్వం నుండి అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి. మంత్రికి బుజ్జిరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, టౌన్ టీడీపీ అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కృష్ణారెడ్డిపై హత్యాచార కుట్రను నిరసిస్తూ ర్యాలీ



**బోగోలు, మేజర్‌న్యూస్ :** కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డిపై అత్యాచారానికి రెక్కీ నిర్వహించిన దానిపై నిరసిస్తూ మంగళ వారం సాయంత్రం టిడిపి కూటమి నాయకులు బోగోలులో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు మాలే పాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. కావలి నియోజకవర్గం ఎంతో ప్రశాంతమైన నియోజకవ ర్గమని ఎందరో శాసనసభ్యులుగా పని చేశారని, ఇలాంటి నీచ రాజకీయాలు హత్య రాజకీయాలు చేయలేదని, వెంకట కృష్ణారెడ్డిపై దాడి చేసేందు కు మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి మనుషులను రెక్కీ నిర్వహించేందుకు అన్నవరం క్వారీ వద్ద డ్రోన్ కెమెరాతో రెక్కీ నిర్వహించి హత్య చేసేందుకు కుట్రపన్నారని, దీనిని తీవ్రం గా ఖండిస్తున్నామన్నారు. రాజకీయపరంగా ఎదు ర్కోలేక ఇలాంటి హత్యా రాజకీయాలు చేస్తున్నా రని, ఇలాంటివి పద్ధతులు మానుకోవాలని హెచ్చరించారు. కార్యక్రమంలో బోగోలు టిడిపి ప్రధాన కార్యదర్శి లేలపల్లి సుధీర్, బిజెపి మాజీ మండల అధ్యక్షుడు నూకసాని శ్రీనివాసులు, చిలకపాటి వెంకటేశ్వర్లు, కోడూరు వెంకటేశ్వర్లు రెడ్డి, ఎర్రం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రె రఘురాం నాయుడు, గోచిపాతల సంజయ్, బోగీరీ ప్రభాకర్, అన్నంగి ఆదిశేషయ్య, సుభాని, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కావ్యపై అత్యాయత్నానికి ప్రయత్నించిన మాజీ ఎమ్మెల్యేను అరెస్టు చేయాలి

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిపై అత్యయత్నానికి ప్రయత్నించిన మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని టిడిపి, బిజెపి, జన సేన నాయకులు కావలి పట్టణంలోని బ్రిడ్జి సెంట ర్లో అంబేద్కర్ విగ్రహం వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. విగ్రహం వద్ద టీడీపీ నేతలు నిరసన కార్యక్రమంతో గంటపాటు ట్రాఫిక్ నిలిచి పోయినది. అనంతరం అంబేద్కర్ విగ్రహం నుండి దగ్గర ఐకాన్ దగ్గర ఎన్టీఆర్ విగ్రహం వరకు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా తెలు గుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ, ఎమ్మె ల్యే కావ్య కృష్ణారెడ్డి అన్నవరం వారి వద్దకు వస్తు న్నారని సమాచారం అందుకుని రాంరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ముఖ్య అనుచరులు అత్యా దానికి రెక్కీ నిర్వహించారని తెలిపారు. మారణాయుధా లతో దాడి చేయాలని డ్రోన్ల సహాయంతో ఎమ్మెల్యేని కనిపెట్టాలని కొట్టపన్నడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే ఇక్కడికి రావాల్సిన కార్యక్ర మం మారిపోవడానికి ప్రమాదం తప్పిందని అక్కడ ఉన్న సిబ్బందిపై దాడికి దిగడం జరిగిం దని తెలిపారు. సమాచారం తెలుసుకున్న పోలీసు లు సంఘటన స్థలానికి చేరుకొని మాజీ ఎమ్మెల్యే అనుచరుల చేతిలోని మరలా మరణ ఆయుధా లను వారి అనుచరులు కొంతమందిని అదుపులో కి జరిగిందని వారు తెలిపారు. నిందితులు కొంత మంది మాత్రమే దొరకడం జరిగిందని మరి కొంతమంది పారిపోవడం జరిగిందని తెలిపారు. ఈ ఘటన వెనుక ఉన్న మాజీ ఎమ్మెల్యే రామ్ రెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని అలాగే ఈ ఘటనతో ప్రమేయం ఉన్న వారిని అనుచరులు మొత్తాన్ని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ప్రశాంత మైన కావాలనే హత్య రాజకీయాలకు నిలయం చేస్తారా... అంటూ రెక్కీ ఘటనపై టిడిపి నేతలు మగ్గమన్నారు. మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ఆత్మక విధ్వంసక ఆలోచనలు ప్రజాస్వామ్య మనుగడకు ప్రమాదకరమంటూ ఆయనను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో కావలి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబూరావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఏఎంసి చైర్మన్ పోతుగంటి అలేఖ్య కండ్లకుంట మధుబాబు నాయుడు, కావ లి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, మహాజన సైన్యం సురేంద్ర పెద్ద ఎత్తున తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆనంని నమ్ముకొని వస్తే

# నట్టేట ముంచాడు..

### వైసీపీకి 17వ డివిజన్ కార్పొరేటర్ రాజీనామా



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ వైసీపీలో మరో కలకలం చెలరేగింది. 17 డివిజన్ కార్పొరేటర్ పేనేటి సుధాకర్ పార్టీకి రాజీనామా చేశారు. నెల్లూరులో ఈ మేరకు ఆయన మంగళవారం ఒక వీడియో విడుదల చేశారు. వైసిపి ఇన్చార్జ్ ఆనం విజయ్ కుమార్ రెడ్డిని నమ్ముకొని పార్టీలోకి వస్తే నట్టేట ముంచారన్నారు. పార్టీలో కార్పొరేటర్‌కే దిక్కు లేకపోతే సామాన్య కార్యకర్తకు ఆయన ఏం భరోసా ఇస్తారని నిలదీశారు. పార్టీలో ఇమడలేక వైసీపీకి రాజీనామా చేస్తున్నానన్నారు. తనకు కార్పొరేటర్ టిక్కెట్ ఇచ్చి కోటంరెడ్డి సోదరులు కార్పొరేటర్‌గా గెలిపించారని చెప్పారు. 17వ డివిజన్లో స్థానిక పరిస్థితుల వల్ల వైసీపీలోకి వెళ్లాల్సిన పరిస్థితి వచ్చిందని, అయితే వైసీపీలో ఉన్నవారికి ఆనం విజయ్ కుమార్ రెడ్డి, నాయకులకు గానీ, కార్యకర్తలకు గానీ కనీసం భరోసా ఇవ్వటం లేదన్నారు. నెల్లూరు రూరల్‌లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కనీసం మనుగడ కూడా లేకుండా పోయిందన్నారు. భవిష్యత్తులో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి అవకాశం ఇస్తే వారి ఆధ్వర్యంలో పని చేస్తానన్నారు.

## బట్టేపాడులో కౌలురైతుల మహాసభ





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మ కూరు మండలం బట్టేపాడులో మంగళవారం కౌలురైతు మహా సభను నిర్వహించారు. ఈ సం దర్భంగా కౌలు రైతు సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు గంటా లక్ష్మీపతి, ఏపిరైతుసంఘం మండల ప్రధానకార్యదర్శి లక్కు కృష్ణప్రసాద్, అధ్యక్షుడు పాపిశెట్టి కృష్ణమోహన్‌లు ప్రసంగించారు. కౌలురైతుల సమస్యలను ప్రస్తావించారు. కౌలురైతులకు ప్రభుత్వం ఇవ్వాల్సి న రాయితీలను ఇవ్వడం లేదని, ఎలాంటి భరోసా కూడా ఇవ్వడం లేద న్నారు. కౌలురైతులు ఐక్యంగా ఉంటూ హక్కులు సాధించుకో వాలని వారు కోరారు. జిల్లా కౌలురైతుసంఘం అధ్యక్షుడు ఎం.గుర్నాధం ప్రసంగించారు. కార్యక్రమంలో ఏఎస్‌పేట రైతుసంఘం నాయకుడు డిటియా జ్, మండల నాయకుడు పోలిపోగు వెంకటేశ్వర్లు, బట్టేపాడు కౌలురైతు సంఘం నాయ కులు పోలిపోగు పెంచలయ్య, తదితరులు ప్రసంగించారు. బట్టేపాడు, మురుగుళ్ళ, నల్లపురెడ్డిపల్లి గ్రామాల కౌలురైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆత్మకూరు మండల కౌలురైతుసంఘం అధ్యక్ష, కార్యదర్శులు గా తోడేటి వెంకయ్య, పోలిపోగు పెంచలయ్య, సహాయ కార్యదర్శిగా బిల్లుపాటి సుందరయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## నాకు అండగా నిలిచిన గ్రామం పొట్టేపాలెం

*(మొదటి పేజీ తరువాయి)*

నాకు తెలియని విషయాలు కూడా చెప్పి నిధులు ఎక్కడ ఉన్నాయి, ఎలా తీసుకురావాలో సలహా ఇస్తున్న రూరల్ ఎమ్మెల్యే కోటం రెడ్డి శ్రీధర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బూడిద విజయ్ కుమార్, టీడీపీ నాయకులు ఇందుపూరు అచ్యుత్ రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ పముజుల ప్రదీప్, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ మండల ఇంచార్జి వేమిరెడ్డి సురేం ద్ర రెడ్డి, సర్పంచ్ ఏడుకొండలు, ఎంపీటీసీ నేరెళ్ల నారాయణ, జడ్పీ కో ఆప్షన్ మెంబెర్ అల్లాబక్షు, టీడీపీ నాయకులు పొన్నాల రామచంద్రా రెడ్డి, ఏటూరి శ్రీనివాసులు రెడ్డి, చెన్నారెడ్డి సురేష్ రెడ్డి, చెన్నారెడ్డి అశోక్ రెడ్డి, సతీష్‌రెడ్డి, కందల హరి, జనార్దన్ రెడ్డి, దువ్వూరు జనని బాబు, ముత్యాల సుబ్రహ్మణ్యం, బాలకృష్ణ, పెంచలయ్య, సురేష్, నవాజ్, నర సింహ, ఫిరోజ్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రికార్డుస్థాయిలో అన్నదాత సుఖీభవ విజయోత్సవ ర్యాలీ



*(మొదటి పేజీ తరువాయి)*

పెంపులోనూ కూటమి ప్రభుత్వం దేశంలో కొత్త చరిత్ర సృష్టించిందని, వృద్ధులకు రూ.4 వేల, దివ్యాంగులకు రూ.6 వేల, మంచానికి పరిమితమైన వారికి రూ.15 వేల పింఛన్ అందజేస్తోందని తెలిపారు. వైసీపీ పాలనలో వ్యవసాయ, ఇరిగేషన్ శాఖలు నాశనం కాగా, కూటమి ప్రభుత్వం పూర్వ వైభవం తెస్తోందని విమర్శించారు. ప్రజలకు చేస్తున్న మేలును దాచిపెట్టి వాస్తవాలను వక్రీకరించడమే బ్లూ మీడియా పని అని ఆరోపించారు. పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో ప్రజలు వైసీపీకి గుణపాఠం చెప్పారని సోమిరెడ్డి పేర్కొ న్నారు. జగన్ రెడ్డికి ప్రజల భవిష్యత్తు గురించి ఆలోచనలేకుండా అక్రమ ఆదాయం గురించే పట్టించుకుంటారని దుయ్యబట్టారు. సర్వేపల్లి రైతులు 900 ట్రాక్టర్లతో విజయోత్సవ ర్యాలీని చారిత్రకంగా నిలిపారు.

## బుల్లెట్ నడుపుతూ నారాయణ కళాశాలలను సందర్శించిన వీజఆర్

### విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై తనిఖీలు



**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :** నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి రాష్ట్ర పర్యటనలో భాగంగా మంగళవారం కడపకు చేరుకున్నారు. కడప నగరంలోని పులివెందుల రోడ్డు సందుగల నారాయణ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల, రెసిడెన్షియల్ హైస్కూల్ ను ఆయన తనిఖీ చేశారు. హాస్టల్లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. తరగతి గదులు, ల్యాబ్ లు భోజన వసతులు మంచినీటి సౌకర్యంతో పాటు విద్యార్థులకు అందుతున్న పౌష్టికాహారం పై సిబ్బందితో సమావేశం నిర్వహించి సుదీర్ఘంగా చర్చించారు. విద్యార్థులకు నాణ్యమైన చదువుతోపాటు క్రమం తప్పకుండా యోగ, వివిధ క్రీడా పోటీలలో ప్రత్యేక శిక్షణ నివ్వాలని ఆదేశించారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే కాకుండా మంచి ఫలితాలు అందిపుచ్చుకునేలా శిక్షణ నివ్వాలని సూచించారు. ఈ పర్యవేక్షణలో ఆయనతోపాటు కళాశాలల డీన్లు, ఏజీఎంలు, డీజీఎంలు ప్రిన్సిపాల్ లు అధ్యాపకులు పాల్గొన్నారు.

# గిరిజనుల ఆవేదన.. న్యాయం చేయాలని వినతి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు పంచాయతీ పరిధిలోని జిబికేఆర్ ఎస్టీ కాలనీకి చెందిన సుమారు 100 కుటుంబాలకు 1998లో ప్రభుత్వం సీజే ఎఫ్ఎస్ పట్టాలను మంజూరు చేయడంతో ఆనాటి నుండి నేటి వరకు ఆ భూముల్లో మెట్ట పంటలు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని నేడు అవి ప్రభుత్వ భూము లంటూ మీకు సంబంధం లేదంటూ చెప్పడంతో గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తూ మంగళవారం స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు జూపల్లి రాజారావు చేబ్రోలు వసంతరావులతో కలిసి తహసిల్దార్ ఎస్‌డీ హమీద్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సర్వే నంబర్ 839లో ప్రభుత్వ భూమి సుమారు 197 ఎకరాలు విస్తీర్ణం కలదని అప్పట్లో 3 ఎస్టీ కాలనీలు ఏర్పడ్డాయని వారికి 1998లో సిజెఎఫ్ఎస్ పట్టాలను 30 మందికి అందించడం జరిగిందన్నారు. అప్పటినుండి సాగు చేసుకుంటుండగా 2018లో ఆ భూములకు డీకేటి పట్టాలను 50 నుండి 60 మందికి మాత్రమే మిగిలిన వారికి పట్టాలు అందించక పోవడంతో అధికారుల దృష్టికి పలు దఫాలు తీసుకెళ్లడం జరిగిందని ఈ క్రమంలో ఎన్నికలు రావడం మరలా తెలుగుదేశం ప్రభుత్వం రావడంతో స్థానిక ఎమ్మెల్యే ఎంపీ దృష్టికి తీసుకెళ్లడంతో వారు జిల్లా ఉన్నతాధికారులకు న్యాయం చేయాలని సూచించడం కూడా జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో తమ పొలాలలోని సాగు చేసుకున్న జామాయిల్ కర్ర కొట్టుతుండగా కొంతమంది గిట్టనివారు తహసిల్దార్‌కు ఫిర్యాదు చేయడంతో ఆయన ఆ మేరకు కాలనీ వాసులు తహసిల్దారును కలిసి పూర్తి వాస్తవ సమాచారాన్ని అందించామని తామే జామాయిల్ కర్రను కొట్టించామన్నారు ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు మిగిలిన వారికి కూడా పట్టాలు మంజూరు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు వై.భవాని నాయకులు సుబ్బరాయుడు శ్రీనివాసులు పెంచలయ్య సుజాత రమణయ్య వాణి ఇతర కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

# దివ్యాంగుల పెన్షన్లు తొలగింపులో కఠిన వైఖరి వద్దు..



## బీజేపీ నేత మిడతల రమేష్ విజ్ఞప్తి

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** దివ్యాంగుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్లతో వారు నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని దివ్యాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఆయుబ్ ఖాన్‌కు బిజెపి నేత మిడతల రమేష్ విజ్ఞప్తి చేశారు. సదరన్ సర్టిఫికెట్లు వెరిఫికేషన్లలో ఎక్కువ మంది డాక్టర్లు పర్సంటేజీ తగ్గిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. దివ్యాంగుల పట్ల కఠిన వైఖరి అనుసరించకుండా వెరిఫికేషన్‌లు చేయాలని రమేష్ విజ్ఞప్తి చేశారు. గత ఐదు సంవత్సరాల ముందు 60శాతం శాశ్వత సర్టిఫికెట్ పొందిన దివ్యాంగులకు ప్రభుత్వం ఇచ్చే స్కూటీ ఎలక్ట్రిక్ వాహనాల సదుపాయం లేదు. 80శాతం సదరం సర్టిఫికెట్ పొందిన వారికి ఈ వాహనాల సదుపాయం ఉంది. వాస్తవానికి గతంలో శాశ్వత సర్టిఫికెట్ పొందిన వారు వయసు పైబడిన కొద్దీ శరీరంలో సహజంగా శక్తిని కోల్పోతారు. రెండు కర్రల సపోర్టుతో నడిచే వ్యక్తికీ పర్సంటేజ్ ఎంత ఉన్నా సామాన్యునితో సమానం కాదు. ఇటువంటి దివ్యాంగులకు కూడా ఎలక్ట్రిక్ వాహనాలు స్కూటీలు అందించాలి. పెన్షన్ సదుపాయం పొందాలంటే బిపిఎల్ మార్గదర్శకాలలోనూ ఉదాసీనంగా వ్యవహరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని రమేష్ తెలిపారు. సదరన్ పత్రాల పునః పరిశీలన సమయంలోను దివ్యాంగుల పట్ల కఠిన వైఖరి అనుసరించకుండా ఉండాలి. ధనవంతుల కుటుంబాలను మినహాయిస్తే వాహనం. ఇన్కమ్ టాక్స్ ఇలాంటివి ప్రామాణికంగా చూపి పెన్షన్లు తొలగించవద్దని అసిస్టెంట్ డైరెక్టర్‌కు రమేష్ విజ్ఞప్తి చేశారు.

# సోమశిల రామాలయ అభివృద్ధికి ఐదు లక్షల ఆర్థికసాయం

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండలం సోమశిల గ్రామంలోని శ్రీ కోదండ రామాలయం ఆలయం, దేవస్థాన అభివృద్ధి కొరకు దేవాదాయ శాఖ సర్వ శ్రేయోనిది పథకం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఆత్మకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సహకారంతో ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేసినట్లు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యోగు పెంచలయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ దేవాలయం అభివృద్ధిలో వెనుకపడ్డాయని ఈ విషయాన్ని ఆత్మకూరు నియోజకవర్గం శాసనసభ్యులు, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లడంతో వెంటనే ఆయన స్పందించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో మాట్లాడి ఆర్థిక సహాయం చేయించారని అన్నారు. ఈ దేవాలయానికి ఆర్థిక సహాయం చేయించిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, నెల్లూరు జిల్లా సహకార సంఘం సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ మెట్టుకూరు ధనుంజయ రెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మెట్టుకూరు కృష్ణారెడ్డి కి ధన్యవాదాలు పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముక్కు పుల్లయ్యగౌడ్, గ్రామ తెలుగుదేశం నాయకులు గువ్వల పెంచలయ్య, కొప్పాల నరసింహులు, పొంగూరు మురళి, పోకల శ్రీనివాసులు రెడ్డి, ముక్కు నాగరత్నం గౌడ్, ఉదయగిరి శ్రీకాంత్, మస్తాన్ భాష, పెంచలయ్య చంటి, తదితరులు పాల్గొన్నారు.

# ఏఎంసీ విధేయతకే పట్టం

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండలం తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో పనిచేసిన బొమ్మ వరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డబ్బు కొట్టు వెంకటేశ్వర్లు సతీమణి డబ్బు కొట్టు బాలమ్మ పార్టీ అధిష్టానం గుర్తించి ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లుగా ఎంపిక చేసి పార్టీ విధేయతకేపట్టం కట్టినది. డబ్బు కొట్టు వెంకటేశ్వర్లు బొమ్మవరం గ్రామ మాజీ సర్పంచ్ పనిచేశారు. 2021లో తెలుగుదేశం పార్టీ జడ్పిటిసి అభ్యర్థిగా డబ్బు కొట్టు వెంకటేశ్వర్లు పోటీ చేశారు. రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం కలిగిన వ్యక్తి డబ్బుకొట్టు వెంకటేశ్వర్లు. యువగళం లోకేష్ పాదయాత్ర చేపట్టినప్పుడు అనంతసాగరం మండలంలో డబ్బు కొట్టు వెంకటేశ్వర్లు కీలక పాత్ర వ్యవహరించి పాదయాత్ర విజయవంతానికి కృషి చేశారు. డబ్బు కొట్టు వెంకటేశ్వర్లు మండలంలో బీసీ వర్గానికి చెందిన కావడంతో 2024 సాధారణ ఎన్నికల్లో మంత్రి ఆనం గెలుపు కోసం గ్రామ గ్రామానికి తిరిగి తన వర్గానికి చెందిన ఓట్లు వేయించారు. తెలుగుదేశం పార్టీ అధిష్టానం, ఆత్మకూరు నియోజకవర్గం శాసన సభ్యులు, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కృషితో డబ్బు కొట్టు వెంకటేశ్వర్లు సతీమణి డబ్బుకొట్టు బాలమ్మను ఏఎంసీ డైరెక్టర్‌గా ఎంపిక చేశారు. దీనికోసం సహకరించిన నెల్లూరు జిల్లా కేంద్ర సహకార సంఘం చైర్మన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి, అనంతసాగరం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మెట్టుకూరు కృష్ణారెడ్డికి బొమ్మ వరం గ్రామ మాజీ సర్పంచ్ డబ్బు కొట్టు వెంకటేశ్వర్లు ధన్యవాదాలు తెలిపారు.

# 23న పాతాళపల్లి చెరువు వేలంపాట

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండలం పాతాళపల్లి గ్రామంలోని గ్రామ సర్పంచ్ బిజివేముల ఓబుల్‌రెడ్డి అధ్యక్షతన డిప్యూటీ ఎంపీడీవో రామచంద్రయ్య సమక్షంలో ఈనెల 23వ తేదీ చేపల చెరువుకు వేలంపాట నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు మంగళవారం తెలిపారు. ఈ పాటలో పాల్గొనేవారు పదివేల రూపాయలు ధరావత్తు చెల్లించి పాల్గొనాలని తెలిపారు. మూడు లక్షల 50వేల రూపాయలు చెరువు వేలం పాట నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. వేలంపాట పూర్తయిన వెంటనే చెరువును పాడుకున్నవారు 25శాతం నగదు చెల్లించాలని రెండు వారాల తర్వాత 75శాతం నగదు చెల్లించాలని ఆయన తెలిపారు. మధ్యాహ్నం మూడు గంటలకు గ్రామ సచివాలయంలో వేలంపాట జరుగుతుందని తెలిపారు.

## రేపు మర్రిపాడులో ప్రత్యేక గ్రీవెన్స్ డే




**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన మర్రిపాడు తహసిల్దార్ కార్యాలయం నందు గురువారం ప్రత్యేకంగా గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జ్ తహసిల్దార్ అనిల్ కుమార్ యాదవ్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ప్రత్యేక గ్రీవెన్స్ డే ఆత్మకూరు ఆర్డీవో అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ గ్రీవెన్స్ డేలో ప్రధానంగా భూ సమస్యలు, మండలంలోని ప్రజల సమస్యలు కొరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున మండలంలోని రైతులు ప్రజలు పాల్గొని సమస్యలను అర్జీల రూపకంగా ఇవ్వాలని పేర్కొన్నారు.

## వీరాంజనేయునికి విశేష పూజలు



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పొదలకూరు పట్టణంలోని మారుతీ నగర్‌లో వెలసియున్న అభయ వీరాంజనేయ స్వామికి మంగళవారం గౌడ జన సేవా సంఘం ఆధ్వర్యంలో విశేష పూజలు జరిపారు. ఆంజనేయ స్వామి జయంతి అనంతరం 13 వారాలపాటు ఈ వారోత్సవాలను నిర్వహిస్తారు. అందులో భాగంగా చివరివారం 13వ మంగళవారం గౌడ జనసేవా సంఘం ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకాలు, ఆకు పూజ కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. మండలంలోని గౌడ సంఘీ యులు పెద్ద సంఖ్యలో పాల్గొని విశేష అలంకరణలో ఉన్న స్వామి వారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. మధ్యాహ్నం భక్తులకు అన్న వితరణ చేశారు. స్వామివారికి విశేష అలంకరణ గావించి పట్టణంలో గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి.

# కల్వర్టు నిర్మాణ పనులు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని సబ్ స్టేషన్ ఎదురుగా ఉన్న రహదారికి కల్వర్టు నిర్మాణ పనులకు పంచాయతీ పాలకులు ఎట్టకేలకు మంగళవారం ప్రారంభించారు. జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో భాగంగా ఆ ప్రాంతంలో పెద్ద గోతిని తీయడంతో అటువైపు నివాసాల వారికి వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు ఎన్నోసార్లుగా పంచాయతీ అధికారులకు తెలిపినప్పటికీ వారు ఏవో కారణాలతో కల్వర్టు నిర్మాణం జాప్యం జరిగింది. ఆ ప్రాంతవాసులు జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగింది. ఈ క్రమంలో పంచాయతీ పాలకులు పంచాయతీరాజ్ ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో నిర్మాణ పనులు ప్రాంతాన్ని పరిశీలించి కల్వర్టు నిర్మాణం కు పనులు చేపట్టారు త్వరలోనే నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ తిరుమలయ్య ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వరప్రసాద్ ఎన్.సంజీవరాయుడు స్థానికులు తదితరులు ఉన్నారు.

# విరాళాల సేకరణలో అవక తవకలపై ఆర్యవైశ్యులలో చర్చినియాశం

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలోనిశ్రీ వాసవి మాత ఆర్యవైశ్య దేవాలయ నిర్మాణానికి కావలి ఆర్యవైశ్యులు ఎవరికి వారు తమ సొంత బలాన్ని నిరూపించుకోవాలని తపనతో గుడి నిర్మాణానికి విరాళాలు ఇవ్వాలని, ఒక కావలి పట్టణంలోనే కాకుండా ఇతర ప్రాంతాల్లో కూడా భారీగా విరాళాలు సేకరించినట్లు సమాచారం. ఆర్యవైశ్యులకు తెలిసిన వారి దగ్గర, ఇతరుల నుండి అధిక శాతంలో విరాళాలు సేకరించారని, ఆ విరాళాలపై ఇప్పటివరకు ఒక లెక్క లేదని ఆర్యవైశ్యుల్లో ఒకరికి ఒకరు గుసగుసలాడు కోవడం ఈ విషయం కావలి పట్టణంలోనే చర్చినియా అంశంగా మారింది అనడంలో సందేహమే లేదు. ఎందుకంటే కావలి పట్టణంలో ఎవ,రెవరు విరాళాలు సేకరిస్తున్నారు. శ్రీ వాసవి మాత సంఘంలో ఉన్న కమిటీ సభ్యులా.. లేక వాసవి మాత భక్తులా.. లేక ఎవరు ఈ విరాళాలు సేకరిస్తున్నారో.. అనేది ఆర్యవైశ్యుల్లో ప్రశ్నార్థకంగా మారిపోయింది. అంతేకాకుండా కావలి పట్టణ ప్రజల్లో కూడా ఇంతెంత విరాళాలు సేకరించి ఈ విరాళాలు గుడికి చెందుతున్నాయా.. లేక వాళ్ళ సొంత నిధుల్లోకి వెళుతున్నాయి.. అనేది ఒక చర్చ.. పట్టణమే కాకుండా నియోజకవర్గం కాకుండా ఇచ్చిన దాతలు కూడా తమ సందేహాన్ని వ్యక్తపరుస్తున్నారు. ప్రస్తుతానికి కావలి పట్టణ ఆర్యవైశ్య నాయకులు బిజెపి సీనియర్ నాయకులైన కందుకూరి సత్యనారాయణ కోటి రూపాయలు గుడి నిర్మాణానికి ఇచ్చినట్లు అప్పట్లో పేపర్ ప్రకటన రావడం జరిగింది. ఆ విరాళం అనేది ఒక్కసారా.. లేకపోతే 10 సంవత్సరాలకా.. ఇప్పటివరకు ఎంత విరాళం గుడికి అందించినట్లు అనేది కూడా ఇంతవరకు ఆ విషయాన్ని బయట పెట్టలేదని కొంతమంది ఆర్యవైశ్యుల్లో ఈ ప్రశ్న ప్రశ్నార్థకంగానే మిగిలిపోయింది.. ఎవరైనా ప్రశ్నిస్తే.. ఏం జరుగుతుందో అన్న సందేహాన్ని వ్యక్తపరుస్తున్నారు. అంతేకాకుండా కొన్ని కోట్ల రూపాయలు విరాళాలు సేకరించి వారు ఎవరికి వారు, వారు సొంతం నిధులకు వెళ్లాయా.. లేదా నిజంగా అమ్మవారికి ఈ విరాళాలు వెళ్లాయా.. లేదా.. అనేది విరాళాలు ఇచ్చిన దాతలు కూడా ప్రశ్నిస్తున్న ప్రశ్న.. ఒక వేళ నిజంగా ఈ కమిటీ సభ్యులు విరాళాలు సేకరించిన వారు ఖర్చు



పెడితే ఎంత ఖర్చు యింది.. ఇప్పటివరకు ఎంత అమ్మవారికి విరా ళాలు వచ్చాయి, అనేది బహిరంగంగా తెలియ జేస్తే బాగుంటుందని, ఆర్యవైశ్యులలోనే కొంత మంది ఈ విషయాన్ని చర్చించుకోవడం కావలి పట్టణంలో చర్చనియా అంశంగా మారింది. ఏది ఏమైనాప్పటికీ దేవుని సొమ్ము తిన్న వారు ఎవరు బాగుపడిన దాఖలాలు లేవని కొంత మంది ఈ వాదనను వినిపిస్తున్నట్లు సమాచారం.

# మున్సిపల్ కమిషనర్‌కి టీయుసీసీ నాయకులు వినతి




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని టీయుసీసీ ట్రేడ్ యూనియన్ కోఆర్డినేషన్ సెంట్రల్ కమిటీ మెంబర్ తాబేలు రామచంద్రయ్య కావలి మున్సిపల్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రాన్ని అందించారు. అనంతరం వారు కమిషనర్‌తో మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మికులకు ఇవ్వవలసిన పిఎఫ్, డైలీ లేబర్ కింద ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారిని ఆఫ్కాస్ ఆన్లైన్లోనే పేర్లు నమోదు చేయాలని ఆప్ కాస్ లో ఉన్న కార్మికులను పర్మినెంట్ చేయాలని, కార్మికులను వేధిస్తున్న వారిపై తగు చర్య తీసుకోవాలని డిమాండ్లతో మున్సిపల్ కమిషనర్‌ని కలిసి ఇవ్వడం జరిగిందని తెలిపారు. అనంతరం మున్సిపాలిటీలో నూతనంగా నేతాజీ మున్సిపల్ కార్మికుల యూనియన్ ఎన్నికైన కమిటీ సభ్యులు కలిసి మున్సిపల్ ఆఫీసులో కమిషనర్ జి.శ్రవణ్ కుమార్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కావలి యేసు ప్రధాన కార్యదర్శి ఆదిలక్ష్మి, అమ్మ భాను ప్రసాద్, చెట్టుపల్లి హైమావతి, శెట్టిపల్లి కొండయ్య, చెట్టుపల్లి రవి, శెట్టిపల్లి ఎలమందయ్య, కోటయ్య, కిషోర్, మాతమ్మ, ఉమాదేవి, కోటేశ్వరమ్మ, మున్సిపాలిటీ కార్మికులు పాల్గొన్నారు.

# ఈ పంట నమోదు కార్యక్రమాన్ని వేగవంతంగా చేయాలి

**జిల్లా వ్యవసాయ అధికారిని సత్యవాణి**

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ప్రస్తుతం వ్యవసాయ శాఖ అమలుపరుస్తున్న ఈ పంట నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని జిల్లా వ్యవసాయాధికారిని సత్యవాణి తెలిపారు. మంగళవారం వింజమూరులోని రైతు సేవా కేంద్రంలో సబ్ డివిజన్ పరిధిలోని వ్యవసాయ సహాయకుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సబ్ డివిజన్ పరిధిలోని దుత్తలూరు వింజమూరు సబ్ డివిజన్లో పరిధిలోని వ్యవసాయ సహాయకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. గ్రామస్థాయిలో రైతు సేవా కేంద్రాలలో ఉంటూ రైతులకు ఎప్పటికప్పుడు పంటల సాగులో సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు అన్నదాత సుఖీభవ పై ఫిర్యాదులు వస్తే వెంటనే పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న ఈపంట నమోదు కార్యక్రమం గతంలో పంట వేసిన భూముల్లోనే నమోదు చేసేవారుమని కానీ ప్రస్తుతం క్రొత్తగా వచ్చిన ప్రపోజల్ ద్వారా పంట వేయని




భూములను కూడా ఈ పంట నమోదు చేయాలన్నారు. కలిసి 2000 ల్యాండ్ మార్క్ ఉన్నాయని వాటిలో రోజుకు 200 ల్యాండ్ మార్క్ చేయాల్సి ఉందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద 4190 మంది రైతులకు నగదు అని మిగిలిన వారికి ఖాతాలు లేనందువల్ల జమ కాలేదన్నారు. వారికి కూడా జమ అయ్యే విధంగా చేయాలన్నారు రైతులకు అవసరమైన రాయితీపై జింక్ సల్ఫేట్ తది తరాలు అందించేందుకు కృషి చేయాలన్నారు. పొలంబడి పొలం పిలుస్తోంది కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. జిల్లా వ్యవసాయ కార్యాలయం నర్సోసి మాట్లాడుతూ.. వివిధ పంటలలో కలుపు నివారణ పద్ధతులు యాజమాన్య పద్ధతులను గురించి తెగుళ్ళ నివారణ గురించి వివరించారు కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త కిరణ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామ సహాయకులు రైతులు సాగు చేస్తున్న పంటలను పరిశీలించి తెగుళ్లను గుర్తించి నివారణకైతగు సూచనలను సలహాలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ శేషగిరిరావు ఏవో వాసు జహీర్ శ్రీవాణి శ్రీహరి నారాయణ వ్యవసాయ సహాయకులు తదితరులు ఉన్నారు.

## విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పరిశీలన



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి టి.వెంకటేశ్వర్లు మండల పరిషత్ ప్రాథమిక ఎన్‌బి పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యసన పఠన సామర్థ్యాలను పరిశీలించారు. తదుపరి డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనంను పరిశీలిస్తూ విద్యార్థులను తమ సొంత బిడ్డలుగా భావించి ప్రతిరోజు మెనూ ప్రకారం రుచికరంగా భోజనము తయారు చేయాలని నిర్వాహకులకు ప్రధానోపాధ్యాయులకు తెలియజేశారు. పాఠశాల యొక్క అన్ని రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు షేక్ ఖాదర్ బాషా, ఉపాధ్యాయిని షేక్ నసీం అక్తర్ పాల్గొన్నారు.


## కావలి ఆర్టీసీ డిపోలో ఉద్యోగ అవకాశాలు

**▸ డిపో మేనేజర్ ఆదినారాయణ**



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి ఆర్టీసీ డిపో పరిధిలో ఉద్యోగం చేయుటకు ఆసక్తి గల హెవీ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న డ్రైవర్లు దరఖాస్తు చేసుకోవాలని ఏపీఎస్ ఆర్టీసీ, కావలి డిపో మేనేజర్ డి.ఆదినారాయణ ఒక ప్రకటనలో కోరారు. హెవీ డ్రైవింగ్ లైసెన్స్ పొంది 18 నెలలు పూర్తి అయ్యిన వారు, డ్రైవింగ్ లైసెన్స్ కాలపరిమితిలో ఉన్నవారు అర్హులని ఆయన తెలిపారు. ఆసక్తి గల డ్రైవర్లు తమ యొక్క దరఖాస్తులను కావలి డిపో నందు శనివారం అనగా ఆగష్టు 23వ తేదీ లోపు అందజేయాలని, వివరాలకు బస్ స్టేషన్ మేనేజర్ ఫోన్ నెంబర్ 9493913989ను సంప్రదించాలని డిపో మేనేజర్ ఆదినారాయణ పేర్కొన్నారు.

## ఏఎంసీ చైర్మన్‌గా పోతుగంటి అలేఖ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** ఏఎంసీ చైర్మన్గా పోతువంటి అలేఖ్యను నియమించారు. అయితే కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ప్రకటించడం అయితే జరిగింది. కానీ అధికారికంగా ఉత్తర్వులు జారీ కాలేదు ఇప్పుడు అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు. నియామక పత్రాన్ని అందుకున్న అందుకున్న ఏఎంసీ చైర్మన్ దంపతులు ఎమ్మెల్యే కావ్యకృష్ణారెడ్డిని కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఏఎంసీ చైర్మన్ పోతుగంటి అలేఖ్య దంపతులు మాట్లాడుతూ.. మా తండ్రి మీద ఉన్న అభిమానం పార్టీకి మేము చేసిన సేవలు గుర్తించి మాకు ఈ పదవిని ఇచ్చిన కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పార్టీని బలోపేతం చేసి ఈ నమ్మకాన్ని ఉమ్ము కాకుండా పార్టీలో విధేయతతో పని చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## చేపల పెంపకంపై ప్రత్యేక దృష్టి



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండలం సోమశిల గ్రామంలోని మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేపల పెంపకం పై ప్రత్యేక దృష్టి పెట్టామని సోమశిల మత్స్యశాఖ అధికారి సురేష్ పేర్కొన్నారు. మంగళవారం చేపల పెంపకం పరిధిలోని జంగిల్ క్లియరెన్స్ పనులను పరిశీలించారు. త్వరలో సోమశిల జలాశయంలో చేప పిల్లలు విడుదల చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ సహాయకులు పాల్గొన్నారు.

# దేవరపాలెం గ్రామంలో వాక్సినేషన్ కార్యక్రమం

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** సౌత్ మోపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నెల్లూరు రూరల్ మండలంలోని దేవర పాలెంగ్రామం ఉన్న ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలలో జరుగుతున్న స్పెషల్ డ్రైవ్ వాక్సినేషన్ కార్యక్రమాన్ని జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారిణి, డాక్టర్ ఎ.ఉమామహేశ్వరి ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. అలాగే 18/08/2025 నుండి 23/08/2025 వరకు(బుధవారం, శనివారం మినహాయించి)స్పెషల్ డ్రైవ్ వాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం 5 సంవత్సరాల నుండి 7 సంవత్సరంలో పిల్లలకు డీపీటీ 2వ బూస్టర్, 10 సంవత్సరాల నుండి 16 సంవత్సరాలు పూర్తి అయిన పిల్లలకు టిడి వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతుందని, కంఠసర్పి, కోరింత దగ్గు, ధనుర్వాతం, ప్రాణాంతకమైన వ్యాధులు, ఈ వ్యాధుల బారి నుండి కాపాడుకునేందుకు పైన తెలిపిన వయస్సు గల వ్యాక్సిన్ వేసుకోకుండా ఉన్న ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలలో, బడి బయట ఉన్న పిల్లలు యొక్క తల్లిదండ్రులు సహాయ సహకారాలు అందించి మీ యొక్క పిల్లలకు వ్యాక్సిన్ వేయించాలని, పిల్లల యొక్క తల్లిదండ్రుల సహకారం చాలా ముఖ్యమైన అంశం, మీ పిల్లలను ప్రాణాంతకమైన వ్యాధుల నుండి కాపాడుకునేందుకు ఇప్పుడు జరిగే స్పెషల్ డ్రైవ్ వాక్సినేషన్ కార్యక్రమంలో 100శాతం వ్యాక్సినేషన్ జరిగే విధంగా చూడాలని, వాక్సినేషన్ జరిగిన వెంటనే యూవిన్ పోర్టల్ నందు పిల్లల యొక్క డేటా నమోదు చేసిన



తరువాత ఈ వ్యాక్సినేషన్ సర్టిఫికెట్ అనేది ఆన్లైన్లో వస్తుందని తెలియజేశారు. ఈ యొక్క స్పెషల్ డ్రైవ్ వ్యాక్సినేషన్ కార్యక్రమంలో ప్రభుత్వ స్కూల్, ప్రైవేట్ స్కూల్ యజమానులు భాగస్వాములై కార్యక్రమం విజయవంతం చేయవలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బట్టేపాటి అశోక్, స్కూల్ ప్రిన్సిపాల్ పట్నా నాయక్, ఎంఎల్‌హెచ్‌పి జి.జ్యోతిర్మయి, ఆరోగ్య కార్యకర్తలు అపర్ణ, అన్నా మణి, ఆశా కార్యకర్త కౌసల్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన సీఐటీయు నెల్లూరు నగర 11వ మహాసభలు




**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** సిఐటియు నెల్లూరు నగర 11వ మహాసభలు నెల్లూరు సిటీ పప్పుల వీధిలోని జెసి భవన్‌లో మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. కామ్రేడ్ ఆర్ కృష్ణయ్య నగర్ – కామ్రేడ్ పిడుగు మురళి ప్రాంగణంలో జరుగుతున్న మహాసభలను సిఐటియు నెల్లూరు నగర సీనియర్ నాయకులు పి. సూర్యనారాయణ అమరవీరుల స్మారకంగా ఏర్పాటు చేసిన జెండాను ఆవిష్కరించి మహాసభలను ప్రారంభించారు. అనంతరం అమర వీరుల చిత్రపటానికి సీఐటీయూ నెల్లూరు నగర నాయకులు కత్తి శ్రీనివాసులు, జి. నాగేశ్వరరావులు పూలమాలలు, పూలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సంతాప తీర్మానాన్ని సిఐటియు నెల్లూరు నగర నాయకులు పి. సుధాకర్ ప్రవేశ పెట్టారు. మహాసభలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ఆర్.వి. నరసింహా రావు ప్రారంభ ఉపన్యాసం చేశారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను కార్పొరేట్లకు అనుకూలంగా మార్చేందుకు లేబర్ కోడ్ లు తీసుకురావడం జరిగిందని అన్నారు. 8 గంటల పని విధానాన్ని 12 గంటలకు మార్చేందుకు చట్టాలు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించే విధానాలు అవలంబిస్తుందని అన్నారు. ఫలితంగా విశాఖ ఉక్కు లాంటి అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తున్నారని అన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాల పేరుతో శ్రమ దోపిడీ తీవ్రతరం చేసి తక్కువ వేతనాలకు కార్మికులను పనిచేస్తున్నారు అని అన్నారు. నెల్లూరు నగర కార్మికోద్యమం అనేక పోరాటాలలో అగ్ర భాగాన ఉంటుందని అన్నారు. పోరాడి అనేక విజయాలు నెల్లూరులో కార్మికుల సాధించడం జరుగుతుందని అన్నారు. రాబోయే రోజులలో సంఘాలలో లేని కార్మికులందరినీ సంఘటితం చేసి పోరాటాలు ఉధృతం చేయాల్సిన ఆవశ్యకత ఉన్నదని అన్నారు. అసంఘటిత రంగంలో ఉన్న అనేక రంగాల కార్మికులకు ఏ సంక్షేమం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రాబోయే రోజులలో సిఐటియు నిర్వహించే పోరాటాలను సంఘటితంగా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నెల్లూరు జిల్లా అధ్యక్షులు టీవీవీ ప్రసాద్, కార్యదర్శి కె.అజయ్ కుమార్, రూరల్ కార్యదర్శి కె.పెంచలనరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీలో ఓసీలతో బీసీలను కలప వద్దు : డీఎస్సీ బీసీ విద్యార్థుల ఆవేదన

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** డీఎస్సీ పోస్టులలో ఓసీలతో బీసీలను కలపవద్దని డీఎస్సీ బీసీ విద్యార్థులు ఎం.శ్రీనివాసులు, పి.సుధీర్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం నెల్లూరు జిల్లా జర్నలిస్ట్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఆర్టికల్ 14 ప్రకారం ఎస్సీలకు, ఎస్టీలకు డీఎస్సీ పోస్టుల్లో ఏ విధంగా సమ న్యాయం జరుగుతుందో అదేవిధంగా బీసీలకు కూడా న్యాయం జరగాలని కోరారు. 2025 సంవత్సరం డీఎస్సీ నందు టీజీటీ, పిజిటి పరీక్షల్లో ప్రొఫైసెన్సీ టెస్టునందు ఎస్సీ అభ్యర్థులకు 50శాతం ఇవ్వగా బీసీ అభ్యర్థులకు ఓసి అభ్యర్థులకు సమానంగా 60శాతం క్వాలిఫై మార్కులు ఇవ్వడం బీసీలను అణగదొక్కడమే అన్నారు. దీనివల్ల అనేకమంది బీసీలు డీఎస్సీ పోస్టుల్లో ఉద్యోగాలు కోల్పోతారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎస్సీలు పక్షాన పోరాటం చేసే మంద



కృష్ణ మాదిగను దృష్టిలో పెట్టుకొని అదేవిధంగా బీసీల నాయకులని చెప్పుకునేవారు బీసీల పక్షాన పోరాటం చేసి డీఎస్సీ ఉద్యోగాల్లో న్యాయం జరిగే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పందించి బీసీ అభ్యర్థులను తీసుకొని ప్రొఫైసెన్సీ టెస్ట్ నందు ఉత్తీర్ణత శాతాన్ని తగ్గించి 55శాతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్.ధరణి కుమార్‌లు పాల్గొన్నారు.

## నూతన రఘువీర్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ ఏర్పాటు



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** కాకుటూరు పంచాయతీ పరిధిలోని, జైన్ టెంపుల్ ప్రక్కన ఉన్న స్థలాలకు సంబంధించిన యజమానులు అందరూ కలిసి నూతనంగా 'రఘువీర్ ప్లాట్స్ ఒనర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని నిర్వాహకులు ఆదిశేషయ్య తెలిపారు. మంగళవారం స్థానిక లేఔట్ పరిధిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆదిశేషయ్య మాట్లాడుతూ.. రఘువీర్ లేఅవుట్ లోని ప్లాట్స్‌ను అభివృద్ధి చేసుకోవాలానే ఉద్దేశ్యంతో అసోసియేషన్ ఏర్పాటు దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. త్వరలో అసోసియేషన్ సభ్యులందరం సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నామని, అందుబాటులో ఉన్న స్థల యజమానులు తమను సంప్రదించాలని ఆయన కోరారు. ఆయా స్థలాలను అభివృద్ధి చేసుకునేందుకు ముందుకు రావాలని, ప్లాట్స్ ఒనర్స్ సహకరించాలన్నారు. అందుబాటులో ఉన్నవారు 7674920037, 9440983399, 99985840210, 9441570647 సంప్రదించాలని ఆదిశేషయ్య కోరారు.

## రూరల్ మండలంలో పొలం పిలుస్తుంది




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని దేవరపాలెం, కొండ్లపూడి, పొట్టె పాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో నెల్లూరు రూరల్ మండల వ్యవసాయ అధికారి ఎస్వి నాగమోహన్, నెల్లూరు సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీదేవి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీదేవి మాట్లాడుతూ.. రైతులు అన్నదాత సుఖీభవ రాని రైతులు వ్యవసాయ సిబ్బందిని కలిసి ఎన్‌పిసిఎల్ లింకు చేసుకోవాల్సిందిగా తెలియజేయడం జరిగింది. అనంతరం నెల్లూరు రూరల్ మండల వ్యవసాయ అధికారి ఎస్వి నాగమోహన్ మాట్లాడుతూ.. వరి నాటిన ప్రతి రైతు విధిగా పంట నమోదు చేసుకోవాల్సిందిగా తెలిపారు. దీనివలన రైతులకు ప్రభుత్వం నుండి వచ్చు అన్ని రాయితీలు పొందవచ్చునని, ధాన్యంను కొనుగోలు కేంద్రం కు సరఫరా చేయవచ్చని తెలియజేశారు. అదేవిధంగా ప్రతి రైతు పంట నమోదు చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు అనూష, పుష్ప, పలు గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పీ4 మార్గదర్శి కటారికి సీఎం సన్మానం



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలం పడమటినాయుడుపల్లి పంచాయతీ అనంతపురం గ్రామానికి చెందిన ఓ బంగారు కుటుంబాన్ని మర్రిపాడు మాజీ ఎంపీపీ కటారి రమణయ్య దత్తత తీసుకొని వారికి సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా పీ4 పథకం ద్వారా పేదలను ఆదుకోవడంతో వారిని ఉత్తమ మార్గదర్శకులుగా ఎంపిక చేసి మంగళవారం విజయవాడలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఘనంగా సన్మానించారు.

## ఏఎంసీ డైరెక్టర్ బాలమ్మకు జంజం అభినందనలు

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ల జాబితా రాష్ట్ర ప్రభుత్వం సోమవారం విడుదల చేసిన విషయం తెలిసిందే. అనంతసాగరం మండలం బొమ్మవరం గ్రామానికి చెందిన మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డబ్బు కొట్టు వెంకటేశ్వర్లు డబ్బుకొట్టు బాలమ్మను ఏఎంసీ డైరెక్టర్‌గా ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా సోమశిల తెలుగుదేశం పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు జంజం నారాయణ అభినందించారు.

# 960.48 హెక్టార్లలో మొక్కల పెంపకమే లక్ష్యం

## జిల్లా ఆటవీ శాఖాధికారి మహబూబ్ బాషా



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఐదు ఆటవీ శాఖ కార్యాలయాల పరిధిలో 960.48 హెక్టార్లలో మొక్కల పెంపకమే లక్ష్యమని జిల్లా అటవీ శాఖాధికారి మహబూబ్ బాషా పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని దిలావర్బయి వీధిలో గల చెక్కనగిషీ కేంద్రాన్ని పరిశీలించి అక్కడ మహిళలు తయారు చేస్తున్న వస్తువులను పరిశీలించారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ.. నర్సరీల్లో 20.65లక్షల మొక్కల పెంపకం జరుగుతుందన్నారు. గత కొన్నిరోజులుగా వర్షాలు కురుస్తున్నందున ఆయా రేంజ్ల పరిధిలో అధికారులు మొక్కలు నాటేందుకు ప్లాంటేషన్లను సిద్ధం చేస్తున్నారన్నారు. ఇప్పటికే 60 హెక్టార్లలో మొక్కలు నాటడం పూర్తయ్యిందన్నారు. అక్టోబరు నాటికి అన్ని ప్లాం టేషన్లలో మొక్కలు నాటి లక్ష్యాన్ని పూర్తి చేస్తామన్నారు. చెక్కనగిషీ కేంద్రంలో వస్తువుల తయారీకి ఉపయోగించే నెర్రి, బిల్లనెర్థి, కలివి, వేప, దేవదారి కలవ అందుబాటులో ఉం డడంలేదన్నారు. వాటిని అటవీ శాఖ ప్లాంటేషన్లలో పెంపకం చేపట్టి తయారీదారులకు కలపను సరఫరా చేసేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. అలాగే చెక్కనగిషీ వస్తువులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించడంతోపాటు జిల్లాలో ఉన్న నగరవనంలో స్టాల్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. అనంతరం మండలంలోని సర్వరాబాదు గ్రామ సమీపంలో ఏర్పాటు చేస్తున్న ప్లాంటేషన్, దుర్గంపల్లి నర్సరీని పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రేంజ్ అధికారి బీఎస్ కుమారరాజా, ఎఫ్ఎస్వో చినవెం కటయ్య ఏబీవో బచ్చల వెంకటేశ్వర్లు, చెక్కనగిషీ కేంద్రం నిర్వాహకుడు షేక్ జాకీర్ హుస్సేన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్ల విధానాన్ని రద్దు చేయాలని రైతుల ఆందోళన




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న స్మార్ట్ మీటర్ల ఏర్పాటు విధానాన్ని రద్దు చేయాలని సిపిఎం, ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో మండలంలోని లింగం లేనిపల్లెలోరైతులు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా నాయకులు కాపు వెంకటయ్య మాట్లాడుతూ వ్యవసాయ పంప్ సెట్ల మోటర్లకు మీటర్లు పెట్టే విధానం రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలన్నారు. స్మార్ట్ మీటర్ల విధానాన్ని అన్ని రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్న మన రాష్ట్రం అమలు చేయడం దారుణంగా ఉందన్నారు. ఈ విధానం ద్వారా విద్యుత్ బిల్లు అధిక మొత్తంలో వస్తాయన్నారు. ఫలితంగా రైతులు ఇక్కట్లు పడతారన్నారు. ఎన్నికలకు ముందు మంత్రి లోకేష్ బాబు స్మార్ట్ మీటర్లను పగలగొట్టమని చెప్పారని గుర్తు చేశారు. ఆదాని కంపెనీకి లాభం చేకూర్చే విధంగా ప్రభుత్వం, పాలకులు వ్యవహరిస్తున్న రన్నారు.ప్రతి ఒక్కరూ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలన్నారు. ప్రభుత్వం పునరాలో చించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.రైతులందరికీ సరిపడా యూరియాను ప్రభుత్వం అందించి మార్క్ఫెడ్ ద్వారా రైతులకు సరఫరా చేయాలన్నారు. యూరియా అందుబాటులో లేక ఇప్పటికే అనేకమంది రైతులు ఇబ్బందులు పడుతున్నా రన్నారు. స్మార్ట్ మీటర్ల విధానం రద్దు, యూరియా సరఫరా చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలో చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో రైతుల పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల నూతన కార్యవర్గం ఏకగ్రీవం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** సిఐటియు అనుబంధ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్‌యూనియన్ ఆత్మకూరు ప్రాజెక్టుకమిటీ నూతన కార్యవర్గాన్ని మంగళవారం మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రాజెక్టుకమిటీ గౌరవాధ్యక్షుడుగా జి.వి.శివప్రసాద్, ప్రధానకార్యదర్శిగా పి.రాధ, అధ్యక్షురాలుగా కె.రమణమ్మ, కోశాధికారిగా సి.హెచ్.రూతమ్మ, వర్కింగ్‌ప్రెసిడెంట్‌గా విజయభారతి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా షేక్ జమీలా, ప్రచారకార్యదర్శిగా నాగరత్న, ఉపాధ్యక్షులుగా కేశవరత్నమ్మ, విజయలక్ష్మి, సావిత్రి, కోటేశ్వరమ్మ, వేణుమాధవి, సంయుక్తకార్యదర్శులుగా ఎస్.విజయమ్మ, కె.పద్మ, జి.పద్మావతి, కె.కుసుమకుమారి, పి.భవాని, కార్యవర్గసభ్యులుగా టి.సునీత, ఆర్.సుప్రజ, హమీదున్నీసా, ఎం.డి.గుల్జార్‌బేగమ్, ఏ.మస్తానమ్మ, వాణిశ్రీ, విజయలక్ష్మి, సుసీల, పుష్పకళ, ప్రసన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్‌హెల్పర్స్‌యూనియన్ జిల్లా అధ్యక్షురాలు



సుజాతమ్మ, సిఐటియు మండల ప్రధానకార్యదర్శి కొండమూరు హజరత్తయ్య, ఆత్మకూరు నాగయ్య, పట్టణ సిపిఎం ప్రధానకార్యదర్శి కె.డేవిడ్‌రాజు, ఆత్మకూరు, ఏఎస్‌పేట, సంగం, చేజర్ల మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు పాల్గొన్నారు. ప్రాజెక్టులో 10సెక్టార్లుండగా ప్రతి సెక్టారుకు అధ్యక్షురాలు, కార్యదర్శిలను కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములను కాపాడండి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం శంకవరం పంచాయతీ పరిధిలోని శంఖవరం పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమవుతున్నాయని సదరు భూములను రెవెన్యూ అధికారులు కాపాడాలని తెలుగుదేశం పార్టీ నాయకులు భూమిరెడ్డి నరసింహారెడ్డి లేట్ జయన్నలు మంగళవారం శంకవరం వెంకటాద్రిపాలెం గ్రామస్తులతో కలిసి తహసిల్దార్ కార్యాలయానికి వచ్చి వినతిపత్రాన్ని అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. సుమారు 100 ఎకరాలు ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని పలు సర్వే నంబర్లలో ఈ ఆక్రమణ జరిగిందని ఎప్పటికైనను ప్రభుత్వ అధికారులు గ్రామస్థాయిలో విచారణ జరిపి గ్రామంలోని అర్హులైన నిరుపేదలకు పట్టాలను పంపిణీ చేసినట్లయితే పేదవారికి మేలు జరుగుతుందని వారు తెలిపారు గ్రామంలోని ప్రతి ఒక్కరూ గొర్రెలు మేకలు గేదెలనునమ్ముకుని జీవనం సాగిస్తున్నారని తెలిపారు. కావున ప్రభుత్వం వెంటనే అర్హులకు ప్రభుత్వ భూమిని పంపిణీ చేయాలని ఆక్రమణదారుల నుండి భూములను కాపాడి ఆ భూముల్లో ప్రభుత్వ భూమిగా బోర్డులను ఏర్పాటు చేయవలసిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ భక్తవత్సల రెడ్డి కో కన్వీనర్ ఆనంద్ శోభన్ బాబు పిన్ని బోయిన ప్రసాదు వెంగయ్య మాధవ వెంకటేశ్వర్లు మహేంద్ర తదితరులు ఉన్నారు.

## ఆత్మకూరు వ్యవసాయమార్కెట్‌కమిటీ నూతన కార్యవర్గం





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీని నూతన పాలకవర్గాన్ని నియమిస్తూ అధికారికంగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేశారు. కమిటీ గౌరవ చైర్మెన్‌గా స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి, చైర్మెన్‌గా ఆరికట్ల జనార్ధన్‌నాయుడు, వైస్‌చైర్మెన్‌గా గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, మెంబర్లుగా ఇండ్ల శ్రావణి, టి.రోశమ్మ, పి.పెంచలయ్య, డబ్బుగొట్టు బాలమ్మ, బంకా సుబ్బారెడ్డి, నంది ప్రభావతి, షేక్ షర్మిల, సి.హెచ్.హేమలత, ఉక్కాల శ్రీనివాసులు, బత్తల కృష్ణయ్య, జువ్విగుంట బుజ్జమ్మ, దేవరాల గంగాధర్‌యాదవ్, వడ్డిబోయిన లక్ష్మిరెడ్డి, సంగం పిఏసిఎస్ అధ్యక్షుడు, ఏడిఏ, ఆత్మకూరు మున్సిపల్ చైర్‌పర్సన్, జిల్లా వ్యవసాయ ట్రేడ్ అండ్ మార్కెటింగ్ ఆఫీసర్‌లను నియమించారు.

## వధూవరులను ఆశీర్వదించిన టిడిపి నేతలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలో మున్సిపల్ ఉద్యోగి శ్రీనివాసులు వివాహ మహోత్సవం మంగళవారం జరుగగా పలువురు తెలుగు దేశంకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. రాష్ట్ర తెలుగుమహిళ నాయకురాలు పులిమి శైలజారెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మెన్ షేక్ సర్దార్. కౌన్సిలర్లు సూరా భాస్కరరెడ్డి, గౌస్‌బాషా, పొడమేకల పెంచలయ్యయాదవ్, మహబూబ్‌బాషా, గంధళ్ళ వేణు, మొలబంటి రాజశేఖర్, టిడిపి నాయకులు కొపోల్లు చిన్నపురెడ్డి, తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

## ప్రశాంతంగా మండల సర్వసభ్య సమావేశం

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన అనంతసాగరంలోని మండల అభివృద్ధి కార్యాలయంలో మంగళవారం మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు పేయ్యల సంపూర్ణమ్మ అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఐజాక్ ప్రవీణ్ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం ప్రశాంతంగా జరిగింది. ఈ సందర్భంగా అజెండాలోని అంశాలను ఎంపీడీవో ఐజాక్ ప్రవీణ్ చదివి వినిపించారు. అభివృద్ధి విషయాలు పై అధికారులు వివరించారు. అజెండాలో అంశాలను ఆమోదించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రామచంద్రయ్య, మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు పి.శ్రీనివాసులు, ఎంపీటీసీలు, గ్రామ సర్పంచులు, మండల అధికారులు పాల్గొన్నారు.

## ఉచిత హెూమియో వైద్య శిబిరం

**నెల్లురు సిటీ, మేజర్‌న్యూస్ :** బైనసన్స్ కళ్యాణ మండపంనందు మంగళవారం సాయంత్రం సీని యర్ సిటిజన్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశం దగ్గర ఉచితవైద్య హెూమియోశిబిరం ఇనమడుగు ప్రభుత్వ హెూమియోవైద్యుడు డా కరుణాకర్ నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో 30మంది సీనియర్ సిటిజన్స్‌కి ఆరోగ్యపరిక్షలు నిర్వహించి వారికి అందుకు తగ్గ హెూమియో మందులను ఇవ్వడము జరిగింది. ఈ సమావేశంలో సీనియర్ సిటిజన్స్ ఆరోగ్యపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. డా వి.కరుణాకర్ లైఫ్ స్టైలు వ్యాధులు రాకుండా అనుసరించాల్సిన మార్గాలను డా కరుణాకర్‌ని కౌన్సిల్ సభ్యులు సన్మానించారు.

## మహిమలూరులో రైతులకు శిక్షణాకార్యక్రమం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** జిల్లా వనరులకేంద్రం, ఆత్మ ఆధ్వర్యంలో మంగళవారం ఆత్మకూరు మండలం మహిమలూరు సచివాలయంలో రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. నెల్లూరు వ్యవసాయ పరిశోధనాస్థాం శాస్త్రవేత్త డాక్టర్ మధుసూధన్ మాట్లాడుతూ ప్రస్థుతం వరిలో ఆశిస్తున్న పురుగు, తెగుళ్ళు, వాటి నివారణాపద్ధతులను గురించి వివరించారు. వ్యవసాయపరిశోధనాస్థానం శాస్త్రవేత్త వినీత మాట్లాడుతూ సమగ్రెరువుల యాజమాన్యం గురించి వివరించి రైతులకు పలు సూచనలు చేసి సలహాలిచ్చారు. మండల వ్యవపాయాధికారి కె.కిషోర్ బాబు మాట్లాడుతూ.. న్నదాతసుఖీభవ, పిఎంకిసాన్‌యోజన ద్వారా ఎవరైనా రైతులకు రాకుంటే బుధవారం లోగా సమీప రైతుసేవాకేంద్రాల్లో గ్రీవెన్స్‌ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనంతరం ప్రకృతివ్యవసాయ సిబ్బంది పిఎండిఎస్ కిట్లను రైతులకు పంపిణీ చేశారు. అనంతరం శాస్త్రవేత్తలు, అధికారులు, రైతులు మహిమలూరు పొలాల్లో సాగులో ఉన్న వరిపంటను పరిశీలించారు. వేరుకుళ్ళు గమనించి వెంటనే నీరుతీసివేసి లీటరు నీటికి 2మి.లీ వంతున ఫెక్సాకోనాజోల్ లేదా 1మి.లీ ప్రొపికోనాజోల్‌ను పిచికారీ చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్త డాక్టర్ శివజ్యోతి, ఏఆర్ఎస్ శాస్త్రవేత్త డాక్టర్ సురేఖ, డిఆర్‌సి, ఏడిఏ సి.మారుతీదేవి, ఏపిసిఎన్ఎఫ్ ఎంటి వెంకటలక్ష్మి, సిబ్బంది, మహిమలూరు సర్పంచ్ చంద్రశేఖర్, విఏఏ కె.శ్రీహరి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా హెల్మెట్ దారుణపై స్పెషల్ డ్రైవ్

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర డిజిపి ఆదేశాలతో నెల్లూరు జిల్లా ఎస్పీ సూచనల మేరకు ప్రజల ప్రాణాలు, రక్షణ, భద్రతే ధ్యేయంగా జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు ఆగస్టు 18 నుంచి 24 వరకు హెల్మెట్ దారుణపై స్పెషల్ డ్రైవ్‌లు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. అందులో భాగంగా మంగళవారం జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేకంగా 'డ్రైవ్'నిర్వహించి నిబంధనలకు విరుద్ధంగా హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారిని గుర్తించి, 64 మందిపై కేసులు నమోదు చేసి 53,640/–ఫైన్‌లు విధించారు. ఈ సందర్భంగా వాహనదారులకు అవగాహన కల్పిస్తూ వారు మాట్లాడుతూ.. హెల్మెట్ లేకుండా ప్రయాణం మీ జీవితానికి ప్రమాదకరమని, హెల్మెట్ గురించి ఇకపోతే జర్మన్ తప్పదని, రహదారి భద్రత నియమాలను ప్రతి ఒక్కరు పాటించాలని హెల్మెట్ ధరించి క్షేమంగా తమ గమ్యస్థానాలకు చేరాలని, బాహ్య సౌందర్యం కోసం హెల్మెట్ దారుణను నిర్లక్ష్యం చేయరాదని తెలిపారు. అదే విధంగా జిల్లాలో అనేక చోట్ల సంభవించే రోడ్డు ప్రమాదాలలో ద్విచక్ర వాహనదారులు హెల్మెట్





ధరించకపోవడం వలన ఎక్కువగా మరణాలకు గురవుతున్నారని, ప్రతి ఒక్కరిపై వారి కుటుంబ సభ్యులు ఆధారపడి ఉంటారని, వారికోసం తప్పనిసరిగా ప్రామాణికత కలిగిన హెల్మెట్లు ధరించాలని, కారులలో ప్రయాణించేవారు తప్పని సరిగా సీట్ బెల్ట్‌లు పెట్టుకోవాలని తెలియజేశారు. అంతేకాకుండా వాహనదారుల నిర్లక్ష్యం మీ పిల్లలు, మీ కుటుంబ సభ్యులు పాలిట శాపంగా పరిణమించకుండా చూసుకోవాలని, ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, మద్దూర్ సేవించి వాహనాలు నడపరాదని, ముఖ్యంగా మైనర్లు వాహనాలు నడపరాదని, అతివేగం, త్రిబుల్ రైడింగ్, సెల్ఫోన్ మాట్లాడుతూ.. డ్రైవింగ్ చేయకూడదని సూచించారు. అత్యవసర పరిస్థితి వచ్చినప్పుడు డయల్ 112ను సంప్రదించి పోలీస్ సేవలు పొందాలని, జిల్లాలో హెల్మెట్ ధరించని వాహనదారులపై కఠినంగా ఎంవి యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేసి వారిపై ఈ చలన ద్వారా జరిమానా విధించడం జరుగుతుందని ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీస్ అధికారులు ఈ సందర్భంగా తెలియజేశారు.

# రెడ్‌క్రాస్‌ను సందర్శించిన మునిసిపల్ కమీషనర్



**కావలి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని తలసేమియా బాధిత చిన్నారులను గుర్తించి వారికి చికిత్స అందించాలని కావలి మునిసిపల్ కమీషనర్ జి.శ్రావణ్‌కుమార్ కోరారు. మంగళవారం అయన రెడ్‌క్రాస్ భవనాన్ని సందర్శించి అక్కడి సేవా కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా తలసేమియా డే కేర్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ పామూరు శ్రీధర్ తలసేమియా వ్యాధి గురించి, బాధిత చిన్నారులకు ఉచితంగా అందిస్తున్న సేవల గురించి వివరించారు. రక్తకేంద్రం కన్వీనర్ డాక్టర్ టి.రమ్య రక్తకేంద్రంలో ఉన్న యంత్రసామాగ్రి, పరికరాలు, దాతల నుండి సేకరించిన రక్తానికి చేసే పరీక్షలను, రక్తాన్ని రక్తకణాలు, ప్లాస్మా, ప్లేట్ లెడ్స్‌గా విభజించి అవసరమైన వారికి అందించే విధానాన్ని వివరించారు. ఈ సందర్భంగా కమీషనర్ శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ.. పాలు మెట్రో నగరాలకు దీటుగా కావలిలో రెడ్‌క్రాస్ రక్తకేంద్రం, తలసేమియా ఆసుపత్రులను నిర్వహిస్తుందని ప్రశంసించారు. కావలి పట్టణంలోని ప్రతీ వార్డులో రక్తలేమితో ఉన్న చిన్నారులను గుర్తించి, వారికి తలసేమియా పరీక్షలు చేయించాలని అన్నారు. తమ పరిధిలోని ఏఎన్ఎం, ఆశా వర్కర్లకు అవగాహన కల్పించి, గుర్తింపు ప్రక్రియను ప్రారంభించాలని కోరారు. అనంతరం అయన తలసేమియా కేంద్రంలో రక్తం ఎక్కించుకుంటున్న చిన్నారులను, వారి తల్లిదండ్రులతో ముచ్చటించి వారికి సంఘీభావం తెలిపారు. రెడ్‌క్రాస్ ప్రతినిధులు వారి చేతుల మీదుగా చిన్నారులకు పౌష్టిక ఆహార పదార్థాలు, మందులు అందజేశారు. కమీషనర్ జి.శ్రావణ్ కుమార్‌ను, వారితోపాటు రెడ్‌క్రాస్‌ను సందర్శించిన గొట్టిపాటి కొండపనాయుడు, లెక్కల శ్రీనివాసులు నాయుడులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి.రవిప్రకాష్, వైస్ చైర్మన్ కె.హరినారప రెడ్డి, మున్సిపల్ ఉద్యోగిని బోరేటి రజని, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విజయంతంగా ముగిసిన సీఐటీయూ 11వ మహాసభలు

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** సిఐటియు నెల్లూరు 11వ మహాసభలు నెల్లూరు సిటీ పప్పుల వీధి పార్క్ సెంటర్లోని జెసి భవన్‌లో ఘనంగా ముగిశాయి. మహాసభలో నూతన కమిటీని 46 మందితో ఎన్నుకున్నారు. 13 మంది ఆఫీస్ బేరర్స్‌ను ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షులుగా అత్తిమూరు శ్రీనివాసులు, కార్యదర్శిగా జి.నాగేశ్వరరావు, ట్రెజరర్‌గా బి.రాంబాబులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సిఐటియు నెల్లూరు జిల్లా కార్యదర్శి కే.అజయ్‌కుమార్, నగర ఉపాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ.. సీఐటీయూ నెల్లూరు నగర మహాసభలలో గడచిన మూడు సంవత్సరాల కాలంలో నెల్లూరు నగరంలో సిఐటియు నాయకత్వాన్ని కార్మికులు నిర్వహించిన పోరాటాలు ఉద్యమాలను సమీక్ష చేయడం జరిగిందని అన్నారు. ప్రైవేటీకరణ, కార్మిక హక్కులను కాలరాయడం, పని గంటల పెంపు, కార్మికుల సంక్షేమం తదితర విషయాలపై భవిష్యత్తులో అనేక పోరాటాలకు




రూపకల్పన మహాసభలలో చేయడం జరిగిందని అన్నారు. కార్మికులకు వచ్చే కూలి, జీతాలతో కుటుంబ అవసరాలు తీరక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కార్పొరేట్లకు మేలు చేస్తూ కార్మికుల శ్రమదోపిడీని మరింత తీవ్రతరం కూటమి ప్రభుత్వం చేస్తున్నదని విమర్శించారు. సిఐటియు నిర్వహించే ఉద్యమాలు పోరాటాలలో కార్మికులు ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర ఆఫీస్ బేరర్స్ ఆర్ శ్రీనివాసులు, మూలం ప్రసాద్, ఎం.అశోక్, పి. సుధాకర్, సిహెచ్ దామోదర్ రెడ్డి, ఎస్.బాబురావు, ఏ.కామాక్షమ్మ, జి.కామాక్షమ్మ పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ పినాకినిచే ఫోటోగ్రాఫర్లకు సన్మానం




**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా నెల్లూరు పినాకిని లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ జాకీర్‌కు మంత్రి నారాయణ ఫోటోగ్రాఫర్ లైన్స్ క్లబ్ మెంబర్ కెమెరామెన్ కోదండపాణి కెమెరా మేన్ జైన్ బాబులకు నెల్లూరు పినాకిని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ నమస్కరించుకొని ఘనంగా సన్మానించారు. అధ్యక్షుడు లయన్ అయితే భాస్కర్ మాట్లాడుతూ.. ఫోటోగ్రాఫర్స్ లేనిదే ఏ కార్యక్రమాలు జరగవు అని అందులో ప్రత్యేకించి పత్రికా రంగంలో పనిచేసినటువంటి ఫోటోగ్రాఫర్ సేవలను మెచ్చుకోతగినదిగా 25 సంవత్సరాలు ఒకే పత్రికలో ఉన్న జాకీర్‌ను అభినందిస్తూ అనుభవం ఉన్న పత్రిక ఫోటోగ్రాఫర్లను సత్కరించుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు లయన్ అయిత భాస్కర్, కార్యదర్శి తటవర్తి విశ్వనాథ్, కోశాధికారి పాటూరు అజయ్ కుమార్, లయన్ గౌతమ్, లయన్ పేర్ల జనార్ధన్, లయన్ రామకృష్ణ, లయన్ కిరణ్, లయన్ బాబా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక శాఖ భవనాల పరిశీలన



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని ఆనకట్ట సమీపంలో ఉన్న పర్యాటక శాఖ భవనాలను మంగళవారం జిల్లా పర్యాటక శాఖ మేనేజర్ ఉషశ్రీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడతూ.. పర్యాటక శాఖకు సంబంధించిన భవనాలను ఇటీవల టెండర్ ప్రక్రియ ద్వారా అద్దె ప్రాతిపదికన నూతంగి తులసీరాము అనే వ్యక్తికి అప్పగించామన్నారు. దీంతో ఆ భవనాల మరమ్మత్తు పనులు ఏ మేర చేపట్టారో పరిశీలించేందుకు వచ్చామన్నారు. పనులు పూర్తయిన వెంటనే ఆయా భవనాల్లో రెస్టారెండ్, అతిథిగృహం అందుబాటులోకి వసాయని, ఈ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అప్పాజీ, ఎక్సైజ్ ఎస్ఐ శ్రీనివాసులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ ఫలితాలలో ఎస్పీబీవీడీ విజయభేరి

**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి యూనివర్సిటీ మంగళవారం విడుదల చేసిన డిగ్రీ ద్వితీయ సంవత్సరం నాలుగవ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో పొదలకూరు ఎస్పీబీవీడీ డిగ్రీ కాలేజ్ విద్యార్థులు విజయభేరి మోగించారు. బీకాం గ్రూప్ నందు టి.ప్రశాంతి 9.19 గ్రేడ్ పాయింట్లతో పొదలకూరు మండల ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. బీసీఏ గ్రూప్ నందు సిహెచ్ వినయ్ 9.23లతో మండల ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోగా ఎం.అపర్ణ 9.05, ఎం.అనిత 9.2 గ్రేడ్ పాయింట్లతో కాలేజీ ద్వితీయ తృతీయ స్థానాలను సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ బి.వెంకటేశ్వర్లు, మేనేజింగ్ డైరెక్టర్ టి.నరేంద్రరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని ద్విచక్ర వాహనదారులు డ్రైవింగ్ సమయంలో హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి పేర్కొన్నారు. ఆయన మంగళవారం గండిపాలెం మార్గం వైపు వెళ్లే జాతీయ రహదారి సర్కిల్ వద్ద వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సరైన ధ్రువపత్రాలు లేని, హెల్మెట్ ధరించిన వారిని గుర్తించి ఫైన్ విధించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే చర్యలు తీసుకుంటామన్నారు. వాహనానికి సంబంధించిన పత్రాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు, మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

సర్వీస్ రిక్వెస్ట్ లను నిర్దేశిత సమయంలోపు..

# పూర్తి చేయండి : డిప్యూటీ కమిషనర్ చెన్నుడు

**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** రెవెన్యూశాఖ వారాంతపు సమీక్షా సమావేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ చెన్నుడు మాట్లాడుతూ.. ఐజిఆర్ఎస్ అసెస్మెంట్‌లను క్రమం తప్పకుండా పరిశీలించి ఆన్‌లైన్‌లోనే పూర్తిచేయాలని సూచించారు. అదేవిధంగా అడ్మిన్ కార్యదర్శుల లాగిన్ లలో ఉన్న సర్వీస్ రిక్వెస్ట్ లను వేగవంతంగా క్లియర్ చేసి ప్రజలకు అందించాల్సిన పౌర సేవలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. టాక్స్ రివిజన్ సర్వే ద్వారా సేకరించిన డేటా మేరకు నూతన భవనాలను పన్ను పరిధిలోకి తీసుకురావాలని, అదనపు అంతస్తులకు పన్నులను విధించి, ఖాళీ స్థలం పన్నులు, డ్రైనేజీ పన్నులను వంద శాతం వసూలు చేయాలని సూచించారు. పన్నులు బకాయిలు ఉన్న అన్ని ఖాళీ స్థలాలలో యజమానులకు సూచనలు జారీ చేస్తూ నోటీసు బోర్డులు ప్రదర్శించాలని తెలిపారు. బకాయి ఉన్న ప్రతి ఒక్క ఇంటిని సందర్శించి పన్నుల వసూళ్లను ప్రతిరోజు క్రమం తప్పకుండా చేపట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ రెవెన్యూ అధికారులు పి.శ్రీనివాసులు, ఎస్ఏ సమద్, సూపర్ ఇంటెండెంట్ చినబాబు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు, వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు పాల్గొన్నారు.



# ప్రపంచాన్ని చూడటానికి కొత్త కోణం ఫోటోగ్రఫీ



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్, కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం నెల్లూరు రూరల్ నియోజకవర్గం డైకస్ రోడ్డు సెంటర్‌లోని రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం ఆవరణం నందు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, రసూల్ స్టూడియో అధినేత షేక్ రసూల్ మాట్లాడుతూ.. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం ప్రతి సంవత్సరం ఆగస్టు 19న జరుపుకుంటారు. ఈరోజు ఫోటోగ్రఫీ కళను, ఫోటోగ్రాఫర్ల కృషిని గౌరవించడం కోసం ప్రత్యేకంగా జరుపబడుతుంది. 1839లో ఫ్రాన్స్‌లో డాగ్యూరోటైప్ అనే ఫోటోగ్రఫీ విధానం ప్రజలకు అందుబాటులోకి వచ్చిన సందర్భాన్ని గుర్తుచేసుకుంటూ ఈరోజున లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాలవేసి ఆయనను స్మరించుకోవడం జరుగుతుందని అన్నారు. ఫోటోగ్రఫీ అనేది కేవలం చిత్రాలను మాత్రమే కాదు, భావోద్వేగాలను, సంఘటనలను, జ్ఞాపకాలను శాశ్వతంగా నిలుపుతుంది. ఒక మంచి ఫోటో సమాజానికి ప్రేరణనిచ్చే శక్తి కలిగి ఉంటుంది. ఈరోజున ప్రపంచవ్యాప్తంగా ఫోటోగ్రాఫర్లు తమ ప్రతిభను, సృజనాత్మకతను ప్రదర్శిస్తూ ఫోటోగ్రఫీ విలువను గుర్తు చేస్తారు. ఇది కళ, విజ్ఞానం, సాంకేతికత కలయిక అని చెప్పవచ్చునని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పీ.హెచ్.పీ జిల్లా అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్, ఫోటోగ్రాఫర్ రవిచంద్ర, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీస్ యునైటెడ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కుడుముల సుబ్బారావు, విశ్రాంత ఏఎస్ఐ మహబూబ్ బాషా, ఇస్రో స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు కొండాపురం వెంకటేశ్వర్లు, జడ్పీ వాకర్స్ అసోసియేషన్ గౌరవ సలహాదారు మేరీ బ్లెస్సింగ్ టన్ తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టిపోరాటాలు సాగిద్దాం.. సమస్యలు పరిష్కరించుకుందాం





అంగన్‌వాడీయూనియన్ జిల్లా అధ్యక్షురాలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** సమిష్టి పోరాటాలు సాగిద్దాం, సమస్యలు పరిష్కరించుకుందాం, కోర్కెలను సాధించుకుందాం అని సిఐటియు అనుబంధ అంగన్‌వాడీ వర్కర్స్అండ్‌హెల్పర్స్‌యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సుజాతమ్మ పేర్కొన్నారు. ఆత్మకూరులో అంగన్‌వాడీ వర్కర్స్అండ్‌హెల్పర్స్‌యూనియన్ ప్రాజెక్టు కమిటీ మహాసభలను మంగళవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో నిర్వహించారు. యూనియన్ ప్రాజెక్టుకమిటీ ప్రధానకార్యదర్శి పి.రాధ కార్యదర్శి నివేదిక చదివి విన్పించారు. ఈసందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు జి.వి.శివప్రసాద్, ఆత్మకూరు మండల కార్యదర్శి కొండమూరు హజరత్తయ్య, అధ్యక్షుడు ఆత్మకూరు నాగయ్య, రాధ తదితరులు ప్రసంగించారు. గతంలో యూనియన్ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేసి పలు సమస్యలు పరిష్కరించుకున్నామని, మిగతా సమస్యల పరిష్కారానికి సమైక్యపోరాటాలు సాగిద్దామని వారు పేర్కొన్నారు. అంగన్‌వాడీలకు కనీసవేతనం నెలకు26వేలరూపాయలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. వివిద రకాల యాప్‌లను రద్దుచేసి ఒకే యాప్ తేవాలని, అందుకుగాను నాన్యమైన ట్యాబ్‌లను ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అంగన్‌వాడీకేంద్రాల్లో చిన్నారులకు ఇచ్చే కూరగాయలు, సరుకులను, బిల్లులను పెంచాలని వారు డిమాండ్ చేశారు. గతంలో 42రోజుల సమ్మె సందర్భంగా ప్రభుత్వం తరపున ఇచ్చిన హామీలను అమలుచేయాలని వారు కోరారు. ఈసందర్భంగా 17మందితో నూతన కార్యదర్శివర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రాజెక్టుకమిటీ గౌరవాధ్యక్షుడుగా జి.వి.శివప్రసాద్, ప్రధానకార్యదర్శిగా పి.రాధ, అధ్యక్షురాలుగా కె.రమణమ్మ, కోశాధికారిగా సి.హెచ్.రూతమ్మ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా విజయభారతి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా షేక్ జమీల, ప్రచారకార్యదర్శిగా నాగరత్నలను ఎన్నుకున్నారు. ఈమహాసభలో సిపిఎం పట్టణ ప్రధానకార్యదర్శి కె.డేవిడ్‌రాజు, ఆత్మకూరు మున్సిపాలిటీ, ఆత్మకూరు, ఏఎస్‌పేట, సంగం, చేజర్ల మండలాలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు తదితరులు పాల్గొన్నారు.




సూర్య

విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, విడవలూరు, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

9000118811, 9000483583


# రక్త దాత రాజేంద్ర సేవలు అభినందనీయం




**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి, నెల్లూరు జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ సభ్యులు, కేంద్ర ప్రభుత్వ న్యాయవాది దాసరి రాజేంద్ర ప్రసాద్ సంవత్సరానికి 4 సార్లు రక్త దానం చేయాలనే లక్ష్యంతో ఈ సంవత్సరం క్రమం తప్పకుండా స్వచ్ఛందంగా 3వ సారి తన మిత్రులతో కలిసి మంగళవారం 54వ సారి రెడ్‌క్రాస్ రక్తనిధి కేంద్రంలో రక్తదానం చేశారు. నెల్లూరు రెడ్‌క్రాస్ కేంద్రంలో ప్రతి సంవత్సరం 16వేలకు పైగా రక్తదాతలు స్వచ్ఛందంగా రక్తదానం చేస్తున్నారు. సహజంగా వాతావరణం మారినప్పుడల్లా ప్రజల ఆరోగ్యంపై ఎక్కువ ప్రభావం చూపుతుందని, వైరల్ ఫీవర్స్ వలన రక్తకొరత ఏర్పడుతుందని రాజేంద్ర తెలిపారు. ప్రతి ఒక్కరు తమ మిత్రులను, బంధువులను రక్తదానం మీద అవగాహన కలిగించి వారిని రక్తదాతలుగా చేసి సమాజానికి మంచి జరిగే కార్యక్రమాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జి.కేశవులు, వి.నవీన్, జి.వాసు, నవీద్ తదితరులు రక్తదానం చేశారు. రిటైర్డ్ టీచర్ కె.పోలయ్య, క్రిష్ణ మూర్తి, చింతగుంట శ్రీనివాసులు, రెడ్‌క్రాస్ సెక్రటరీ పి.మస్తానయ్య, రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొని దాసరి రాజేంద్రప్రసాద్ సేవలను కొనియాడారు.

# గిరిజనుల అభివృద్ధికి సహకరించాలి : ఆర్డీఓ

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** గిరిజన కుటుంబాల అభివృద్ధికి అధికారులు సహకారం అందించాలని ఆత్మకూరు ఆర్డీవో పావని పేర్కొన్నారు. మంగళవారం అనంతసాగరం మండలం పడమటి ఖమ్మంపాడు గ్రామంలోని ఎస్టీ కాలనీలో ఆర్డీవో సందర్శించారు. ఈ సందర్భంగా గిరిజనులు తమ కాలనీకి రోడ్డు, విద్యుత్ సరఫరా సదుపాయం కల్పించాలని ఆమెను కోరారు. మీకు అండగా ఉంటామని గిరిజనులకు ఆమె భరోసా ఇవ్వడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జయవర్ధన్, ఇతర శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

